క్లుప్తంగా

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



మోతీనగర్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని లయన్ అన్నెం కోటి రెడ్డి అన్నారు. బుధవారం అవంతినగర్‌లో మొక్క నాటారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ అమరేందర్ రెడ్డి, రాచకొండ రామయ్య, మల్లికార్జున పాల్గొన్నారు.

ముగిసిన 'హిందీ పక్వాడా'



కార్యక్రమంలో బహుమతులు అందిస్తున్న ఈడీ తేజ్‌లోహిత్‌రెడ్డి

రాయదుర్గం: జాతీయ భాష హిందీ పక్వాడా కార్యక్రమాలు రాయదుర్గంలోని ఎఫ్‌డీడీఐ–హైదరాబాద్ క్యాంపస్‌లో ముగిశాయి. హిందీ భాషా జ్ఞాన పోటీ పరీక్షల విజేతలకు బహుమతులను ఎఫ్‌డీడీఐ– హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ తేజ్‌లోహిత్‌రెడ్డి, నగర అధికార భాషా అమలు కమిటీ కార్యదర్శి డాక్టర్ కాసిఫ్ అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్‌డీడీఐ ఫ్యాకల్టీ, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పండుగలు విశిష్టమైనవి

'ఎస్కీ' డైరెక్టర్ డా.రామేశ్వరరావు



రాయదుర్గం: దసరా ఉత్సవాల్లో ఆయుధ పూజ, బతుకమ్మ పండుగలు ఎంతో విశిష్టమైనవని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు పేర్కొన్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా క్యాంపస్‌లో బుధవారం ఆయుధపూజ, బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనిషి దైనందిన జీవనంలో ఉపయోగించే పలు పరికరాలు, వాహనాల పట్ల గౌరవం, కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ వాటిని పూజించడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. అలాగే తెలంగాణ పండగ బతుకమ్మ ప్రకృతితో పెనవేసుకున్న పండుగని, తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలైన ఈ పండుగల్లో అందరూ భాగస్వాములవుతారన్నారు. అనంతరం కన్వెన్షన్ సెంటర్ వాహనాలకు కంప్యూటర్లకు పూజ చేశారు. కార్యక్రమంలో ఎస్కీ అధికారులు శ్రీధర్‌బాబు, లక్ష్మీకాంతారావు, రాజారావు, ఇతర అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కనువిందు.. నృత్యోత్సవం



మాదాపూర్: శిల్పారామంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలలో భాగంగా బుధవారం లోక్ కళాయాత్ర జానపద నృత్యోత్సవం ఆకట్టుకుంది. తెలంగాణ కోలాటం, మధ్యప్రదేశ్ జానపద నృత్యం గుడుంబాజా, ఛత్తీస్‌గఢ్ కామరా నృత్యం, గెడి నృత్యం, మహారాష్ట్ర సొంగి ముఖవాటే మాస్క్ డాన్స్ ఎంతగానో అలరించాయి. అపర్ణ ధూళిపాల శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శనలో భాగంగా జయము జయము, కులుకగా నడవరో, జయ జయ దుర్గే, అలరులు కురియగా తదితర అంశాలను కళాకారులు ఆరుషి, యామిని, సురభి ప్రదర్శించారు.



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



కూకట్‌పల్లి రామాలయం వద్ద దుర్గామాత పూజలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



తులసినగర్‌లో అమ్మవారి పూజలో బీజేపీ అర్బన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్

మహిషాసురమర్దినిగా దుర్గమ్మ..

వైభవంగా శరన్నవరాత్రోత్సవం



సుమిత్రానగర్‌లోని అమ్మవారి ఆలయంలో మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చిన అమ్మవారు

కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో దసరా నవరాత్రి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పలు దేవాలయాల్లో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు, పలు పార్టీల నాయకులు, భక్తులు ఆలయాలకు విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పలువురు మహిళలు సామూహిక కుంకుమార్చనల్లో పాల్గొన్నారు.

– కూకట్‌పల్లి(జోన్‌బృందం)



సుమిత్రానగర్‌లోని అమ్మవారి పూజలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతులు



దసరా సందర్భంగా జీహెచ్‌ఎంసీ కార్మికులకు చీరలు అందజేస్తున్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని జయదుర్గా మైసమ్మ దేవస్థానంలో.. ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు, ఈఓ సతీష్



భరత్‌నగర్ కాలనీ రాయలసీమ గ్రౌండ్‌లో వైఎస్సార్‌సీపీ స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, పిన్నెల్లి వెంకటరామిరెడ్డి

పేదల జోలికి వెళ్లకుండా.. బడా బాబుల భరతం పట్టండి

గాజులరామారం ప్రభుత్వ భూములను రక్షించాలి

- పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించాలి
- హైడ్రా కమిషనర్‌కు ఎమ్మెల్యే మాధవరం వినతి



హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి: గాజుల రామారం గ్రామంలోని 307 సర్వే నెంబర్‌లోని 317 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ మేరకు అన్ని డిపార్టుమెంట్‌లకు, సంబంధిత తహసీల్దార్, చీఫ్ సెక్రటరీ, విజిలెన్స్ అధికారుల నుంచి హైడ్రా వరకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 307 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూముల్లో చోటు చేసుకున్న అక్రమాలను వెలికితీయడమే కాకుండా ఎలాంటి భవన నిర్మాణాలకు అనుమతులు జారీ చేయవద్దని కోరారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. కొందరు బడా భూస్వాములు, పారిశ్రామికవేత్తలు, భవన నిర్మాణదారులు ఇక్కడి ప్రభుత్వ భూములను ప్రైవేట్ భూములుగా నమ్మిస్తూ కోట్లు విలువ చేసే భూములను స్వాధీనం చేసుకున్న విషయం ఇటీవల హైడ్రా కూల్చివేతలలో భయటపడిందని తెలిపారు. నెల క్రితం హైడ్రా కమిషనర్‌ను కలిసి ఇదే విషయమై ఫిర్యాదు చేయటంతో యాక్షన్ తీసుకున్నారని తెలిపారు. హైడ్రా కంచె వేసిన తరువాత కూడా కొందరు తొలగించి మళ్లీ కబ్జా చేస్తున్నారన్నారు. అందులో పనులు కూడా చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలకు పాల్పడిన పెద్దలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్‌ను కోరామన్నారు. ఫెన్సింగ్ తొలగించిన వారిపై ఎందుకు కేసులు పెట్టకుండా తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే గాజుల రామారాంలోని ప్రభుత్వ భూములను కాపాడాలని, అందులో పేదల ఇళ్ల జోలికి పోకుండా పేదలకు అక్కడే పక్కా ప్రభుత్వ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు.

నేటి నుంచి ఇంటర్ సైనిక్ స్కూల్స్ గోల్ఫ్ టోర్నమెంట్



- 4వ తేదీ వరకు నిర్వహణ
- బౌల్డర్‌హిల్స్ గోల్ఫ్ అండ్ కంట్రీ క్లబ్‌లో ప్రారంభం

గచ్చిబౌలి: ప్రతిష్టాత్మకమైన ఆర్డీ ఇంజనీరింగ్ ఇంటర్ సైనిక్ స్కూల్స్ అలుమ్నీ గోల్ఫ్ టోర్నమెంట్‌ను నిర్వహించేందేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. స్టాల్వర్ట్స్ గోల్ఫ్ ఆధ్వర్యంలో గురువారం నుంచి 4వ తేదీ వరకు ఈ టోర్నమెంట్‌ను గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్ గోల్ఫ్ అండ్ కంట్రీ క్లబ్‌లో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బుధవారం స్టాల్వర్ట్స్ గోల్ఫ్ డైరెక్టర్ బ్రిగేడియర్ డీవి సింగ్ (రిటైర్డ్) మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సైనిక్ స్కూల్స్ నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులతో ఈ టోర్నీని మూడు రోజులపాటు గోల్ఫ్ పోటీలు, స్నేహభావం, సంబరాల మధ్య నిర్వహించాలని నిర్ణయించామన్నారు. మూడు విభాగాలలో వ్యక్తిగత పోటీలు జరుగుతాయన్నారు. ప్రతిష్టాత్మకమైన ఇంటర్ సైనిక్ స్కూల్ చాంపియన్‌షిప్ ట్రోఫీ అందించడం జరుగుతుందని వివరించారు. ముఖ్యంగా సైనిక్ స్కూల్ పూర్వవిద్యార్థులకి ఒక బలమైన ఉత్సాహభరితమైన నెట్‌వర్క్‌ను సృష్టించడమేనని పేర్కొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు కానుకలు అందజేత



సిబ్బందికి కానుకలను అందిస్తున్న వాకర్స్‌గ్రూప్ సభ్యులు

రాయదుర్గం: మల్కంచెరువు పార్కు పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది సేవలు బాగున్నాయని మల్కంచెరువు వాకర్స్ గ్రూప్ సభ్యులు కొనియాడారు. బుధవారం రాయదుర్గంలో మల్కంచెరువు పార్కులో వాకర్స్ గ్రూప్ సభ్యులు పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ సిబ్బందితో సమావేశమై వారిని అభినందించారు. అనంతరం పండుగ శుభాకాంక్షలు చెప్పి కానుకలను అందించారు. కార్యక్రమంలో వాకర్స్ గ్రూప్ సభ్యులు ప్రభాకర్, సతీష్‌గౌడ్, బాబ్జి, మల్లికార్జున్, రాంరెడ్డి, సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, కృష్ణ, ప్రసాద్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న బొమ్మల కొలువు



మోతీనగర్: పండుగలు, పర్వదినాలు అనగానే కుటుంబ సభ్యులందరూ ఒక చోటు ఉంటూ పిండి వంటలు చేసుకోవటం సర్వ సాధారణం. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అనగానే సుమారు పది రోజుల పాటు ప్రతి రోజు దుర్గాదేవి వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తుంది. మోతీనగర్‌కు చెందిన వెంకట్రామన్ శేఖర్, పార్వతి దంపతులు నాలుగు దశాబ్దాలుగా ప్రతి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇంట్లో వివిధ రకాల వందలాది బొమ్మలతో బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తారు. దేవతల బొమ్మలతో పాటు వివిధ రకాల బొమ్మలను నెలకొల్పుతారు. వాటిని ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిబంధనలతో తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహిస్తారు. వాటిని తిలకించడానికి బంధువులు, సమీప నివాసితులు అందరూ ప్రతి రోజూ వచ్చి చూసి ఎంతో ముచ్చట పడతారు.



కేపీహెచ్‌బీ కాలనీలోని లులు మాల్‌లో రెండో వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దాండియా ఆటలతో మహిళలు, చిన్నారులు సరదాగా ఆడిపాడారు.

- మూసాపేట

వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో చేయూత



పెన్షన్ అందజేస్తున్న చైర్మన్ సూర్యప్రకాష్‌రావు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి వినాయక భక్త బృందం వారు ప్రతి నెల 300 రూపాయల చొప్పున సంవత్సరానికి 3600 రూపాయల ఆసరా పెన్షన్లు అందిస్తున్నారు. బుధవారం వృద్ధులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ నాయినేని సూర్యప్రకాష్‌రావు మాట్లాడుతూ.. కూకట్‌పల్లి వినాయక భక్త బృందం 50 సంవత్సరాలుగా వినాయకుడిని ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలను ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. నవరాత్రి సందర్భంగా లడ్డూ వేలం పాటల వచ్చిన మొత్తాన్ని 30 ఏళ్లగా సమాజ సేవకే వినియోగిస్తూ నిరుపేద, మధ్యతరగతి, ఒంటరి, వృద్ధాప్య, వితంతు మహిళలకు, దివ్యాంగులకు చేయూత అందించటం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. ప్రస్తుతం 106 మంది వృద్ధులకు పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా హెల్త్ క్యాంపులు, ప్రకృతి విపత్తు సమయంలో ప్రజలకు ఆహార ధాన్యాలను అందించి ప్రజలను ఆదుకోవటం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి వినాయక భక్త బృందం కమిటీ కన్వీనర్ చౌదరి సూర్యారావు, కోశాధికారి అర్శనపల్లి సూర్యారావు, ప్రధాన కార్యదర్శి జి. పాపారావు పాల్గొన్నారు.